తేనెమాష్టారు

డి. హనుమంత రావు

ప్రేమ నెమ్మదిగా మొగ్గతొడుగుతున్నాడు.

రామ్మూర్తి కథ నంతకుముందు చూసినట్టు గుర్తు లేదు. సిటీకంటికి పెద్ద కొట్లలో రామ్మూర్తి దొరుకుతే. వాళ్ళకుండ్రల దగ్గర్నుంచి స్టోవ్స్, రేజర్లు, టాయిలెట్ సెట్లు వగైరా అన్ని రకాల ఫ్యాన్సీ సామాన్లు, దాదా ఖరీదైనబట్టలు, ఇంకా ఎన్నో అక్కడ దొరుకుతాయి. అవసరం నిజానికి కొట్టనక్కాజదు. కొట్టు అనగానే బల్లచెక్కల తలుపులు, వాటి కనుగుణంగా పెద్ద బల్ల, ఆ వెనకా అడ్డదిడ్డంగానాలుగైదు బీరువాలు— ఇవన్నీ ఎర్పాటుచేసుకోవాలనుకుంటారు. అందుకే రామ్మూర్తి దాన్ని ముచ్చటగా ఎంపోరియం అన్నాడు.

అతను కౌంటర్ దగ్గర నిలుచుని కొట్టంతా పరిశీలనగా చూశాడు.

రామ్మూర్తిని చిన్నప్పట్నుంచీ యెరిగున్నవాళ్ళకి అతని చరిత్ర ఓ కథలాగుంటుంది. మొదట్లో ఓ చిన్న ఫ్యాన్సీషాపులో బోయ్‌లాగా చేరాడురామ్మూర్తి. మూడవపారం ముప్పైఏళ్ళుతప్పడం తప్పించి వేరే విశేషాలేమీ లేవు. అయితే, నచ్చినవాళ్ళని మర్యాదగా పలకరించి మాట్లాడ్డం, వీలైనంతలో తెలుగుకోడం, ఆపైన వాళ్ళ క్కావాల్సిన

— 47వ పేజీ చూడండి

ల్పింది తటాలున తెచ్చియ్యడం, ఇలాంటివన్నీ చాలా నేర్పుగా సున్నితంగా చేయడంతో రామ్మూర్తి చాలామందిని ఆకర్షించేవాడు. పైగా చాలా నమ్మకస్థుడు. యజమానికి అతనంటే ఎంతో విశ్వాసం ఉండేది. ఈ అనుభవం సాయంతో, కొన్నాళ్లకి రామ్మూర్తి ఒక చిన్న అరుగుమీద స్వంతంగా పేరే కొట్టు పెట్టాడు. అ దలా అలా కొన్నేళ్లమీద విస్తరించి ఈనాడు మెయిన్‌రోడ్‌మీద ఓ పెద్ద మేడలో ఎంపోరియంగా మారింది. రామ్మూర్తి నెరిగినవాళ్ళు, యెరగనివాళ్లు కూడా, ఇంచుమించు తెలియకుండానే అందులో కడుగుపెట్టారు ఏం కావాల్సినా.

పెద్ద హాల్లో ఎన్నో విభాగాలుచేసి, ఇరవై మందిదాకా పనివాళ్లని పెట్టుకున్నాడు రామ్మూర్తి. అతనిప్పుడు చేసే పనల్లా వీళ్లందరు సరిగా నడుచుకుంటున్నారో లేదో అజమాయిషీ చేస్తూండడమే. ఎవరన్నా మరీ పెద్దమనుషులొస్తే వాళ్లకి కుర్చీలు వేసి, కుశలప్రశ్న లడిగి, తాగితే టీ ఇచ్చి వాళ్ల క్కావల్సినవన్నీ అక్కడికే తెచ్చియ్యడంలో రామ్మూర్తి రోజురోజుకీ ఎక్కువ ప్రజ్ఞ సంపాదించాడు. ఆ విషయంమీద రాబోయేతరాలవాళ్లకువయోగపడేట్టు ఓ పుస్తకం రాయమని కొంతమంది రామ్మూర్తి వెంటబడ్డారుట కూడా.

అతను నెమ్మదిగా లోపలి కడుగులు వెయ్యడం చూశాడు రామ్మూర్తి.

అతనివంక పైనుంచి క్రిందిదాకా కొలుస్తున్నట్టు చూశాడు. ఎర్రని శరీరం; పొడుగూ కాదు, పొట్టీ కాదు; లేత నీలంరంగు శ్లాక్, తెల్ల లాగు, ఫుల్ బూట్—అదీ ఆకారం. రామ్మూర్తి అలా ఒక సారి చూసి, అతని హోదా, స్థాయి అంతా అంచనా కట్టాడు.

ఈమాదిరి మనుషుల లక్షణా లేమిటో రామ్మూర్తికి క్షుణ్ణంగా తెలుసు. వీళ్లకి వేటిపైనా ఖచ్చితమైన అభిప్రాయా లుండవు. కంటికి బాగా కనబడితే చాలు, కొనేస్తారు. బేరమాడరు. డబ్బు ఎంతైనా పట్టించుకోరు. వీళ్లని 'వడగొట్టడం' చాలా సులభం; కొంచెం అతి మర్యాద చూపించాలంతే.

కొట్టుకంతకీ వెనకాలగా ఎక్కడో ట్యూబ్ లైట్ల కాంతిలో మెరుస్తున్న రామ్మూర్తి త్వరత్వరగా లేచి ముందుకొచ్చి నమస్కారం చేశాడు. కొట్టులో అంతా అతనివంక వింతగా చూస్తూంటే, అతన్ని ఈ లోకపు మురికి, పాపం వగైరా అన్నింటి దూరంగా తీసుకువెళ్తున్నట్టు ఈ రద్దీ అంతటినించీ విడిగా వెనకగా సోఫాలో కూర్చోబెట్టి, వినయంగా నిలబడి కుశలప్రశ్నలు వేశాడు.

అత నీ మన్ననలు, మర్యాదలు గమనించి వాటిలో ప్రత్యేకత అర్థంచేసుకున్నట్టు కనబడ్డాడు. ఇలాంటివన్నీ మామూలే నన్నట్టు నీటీ మోసాలకి లొంగనట్టు స్తబ్ధుగా ఉన్నాడు.

రామ్మూర్తి మనస్సు చివుక్కుమంది. దాంతో బాటు పట్టుదలా ఎక్కువైంది. అతనితో ఎలాగైనా ఇంకా ఇంకా మర్యాదగా మాట్లాడి తన చిట్కాలు ప్రయోగించా లనుకున్నాడు.

అత నసలు ఈ లోకంలో ఉన్నట్టు కనబడ్డాడు. ఏ దీచిలోనో ఆకాశం నీలంవంక చూస్తూ తన్మయుడైనట్టు, తాపీగా, మూగగా, నిశ్చలంగా కూర్చుండిపోయాడు.

తమాషా

16-వ పేజీ తరువాయి

కొనడానికి వచ్చినవాళ్లకి అనుకూలవాతావరణం కల్పించి, ఆతర్వాత వాళ్లపైన తన ప్రభావం పనిచేసేలా చెయ్యాలనేది రామ్మూర్తి ముఖ్యమైన వ్యాపార చిట్కాల్లో ఒకటి. కాని అతనివిషయంలో ఈ చిట్కా పనిచేస్తున్నట్టు కనబట్టం లేదు. తన ప్రభావం అతడిపైన పనిచెయ్యడం అలా ఉంచి, అతని మూగతనం తనకి పట్టుకుంటోంది. రామ్మూర్తి తికమకపడ్డాడు.

ఇతనేమన్నా వేదాంతేమో! వేదాంతయితే అంత నాజూకుబట్ట లెందుకు కడతాడు? కవా? రచయితా? "రసప్రాదయుడా?" "స్వాప్నికుడా?" ప్రేమికుడా? రామ్మూర్తి కీలెగల మనుషుల్తో అంతగా పరిచయంలేదు.

రామ్మూర్తి మెదడు ఇన్నాళ్లికి పనిచెయ్యడం మానేసింది. వచ్చినవాళ్లని చూడగానే వాళ్ల మొగాలబట్టి అవసరాలు గుర్తించి అవన్నీ పదిసార్లు చెప్పించుకోకుండా నేర్పుగా నెరవేర్చగలనన్న రామ్మూర్తి అహం కొద్దిగా దెబ్బతింది.

చక్కని బాండ్‌పేపర్‌పాడ్‌లు, అందమైన డైరీలు, ఫైళ్లు, ఇంక్‌పాట్‌లు, పేపర్ వెయిట్స్ వగైరా కొత్తరకాల ఫాన్సీ వరుకులన్నీ తీసుకొచ్చి గుమ్మరించాడు. వాటన్నిటిని ఒక్కొక్కటిగా విప్పి చుట్టూ పరిచాడు.

"ఇవన్నీ మీకు కొత్తగావనుకోండి; ఇంతకు ముందే కొనుంటారు; అయినా చూడండి. తమలాంటివాళ్లంతా ఇవెక్కువగా కొంటున్నారిరోజుల్లో...." రామ్మూర్తి అతి వినయం ఒలకబోస్తూ చెప్పుకుపోతున్నాడు.

అత నేవో ఇతర లోకాల్లోంచి ఈ లోకంలో కూడిపడ్డట్టు, ఉలిక్కిపడి వాటివంక చూశాడు. ఆ చూపులో భావం ఏమిటో కనిపెట్టాలని యమయాతనపడ్డాడు రామ్మూర్తి.

"ఇవికాదు; మంచి చీరలు చూపెట్టండి" అన్నాడతను చివరికి.

రామ్మూర్తి మొహంమీద దరహాసం విరిసింది. సమస్య విడిపోయింది. అతని ఆలోచన లెలా ఉంటాయో త నూహించగలడు; ఇంకతను తన చేతిలో చిక్కినట్టే.

ఎన్నోరకాల చీరలు బాగా ఖరీదైనవి అన్నీ చుట్టూ పడేసి ఒక్కొక్కటే చూపెట్టాడు. వాటి నాణ్యం, ధరలు అన్నీ గుక్కతిప్పుకోకుండా వప్పజెప్పాడు, మధ్య మధ్య ఆడవాళ్లగురించి, వాళ్ల అభిరుచులుగురించి ఛేణుకులు వినురుతూ.

"అసలు ఆమెని కూడా తీసుకొచ్చి ఉండాల్సింది. సాధారణంగా మన మేం తెచ్చినా వాళ్లకి నచ్చవు. మా అమ్మాకి నేనేం తెచ్చినా పనికిరాదు. తనే వెళ్లి మళ్లీ వీటినే తెచ్చుకుంటే అది వేరేమా టనుకోండి." రామ్మూర్తి చాలా హుషారుగా ఆత్మకథ కూడా మిలాయించి చెప్పేశాడు.

అతను అదోలా నవ్వాడు.

"అయినా ఖుంకోటుందిలెండి; చీర కొంటామని ముందు వార్నింగ్ ఇచ్చి ఇక్కడికి తీసుకొచ్చి వాళ్లనే యేరుకోమనడంకన్నా, మంచి దొకటి పట్టుకెళ్లి యే రంగురంగుల సాయంకాలాన్నో, యే వెన్నెలరాత్రో హఠాత్తుగా ఆశ్చర్య పరచడం—అదెక్కువ ఆనందం" రామ్మూర్తి తనకి కలిగిన ప్రణయపరిజ్ఞానంకూడా ఏకరువుపెట్టాడు.

అతని మొగంలో మార్పు లేదు. చెయ్యి ఓ సిల్కుచీర మడతలపైన సున్నితంగా జారుతోంది.

"ఇది చాలా బాగుంటుంది. తాకడానికి మనుషుగా, మెత్తగా. ఈ రోజుల్లో నాజూకుమనస్కులకి ముదురుబట్ట లేం పనికొస్తాయండి?" రామ్మూర్తి నవ్వాడు.

త నెన్ని మాటాడినా అతనేం చెప్పకపోవడం రామ్మూర్తికి చికాగ్గా ఉంది. అతని చెయ్యి అలాగే

వచ్చేవారం

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

హాస్య సంచిక!

వినాయక చవితి ప్రత్యేకం

RATNAM'S N-OIL
(పైపూతమాత్రమే)
అంగనరములు బలహీనతి చెంది, చిన్నపైనటో తిరిగి ఆంధ్రప్రకారం అయ్యి పొట్ట బొళ్ళ మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కొనలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషలీ రకం అరంటుగుణమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మూలక పేటబిల్డింగ్స్, ఆజంపూరామా గ్రీన్ కుంట, హైదరాబాద్ -24 (ఆంధ్రప్రదేశ్)

ఉచితము
"కాశ్మీర్ బ్యూటీ"
6 గజముల చేనేత చీరలధరలు ఆశ్చర్యకరంగా తగ్గింపబడినవి. 6 గజముల చీర రు8/-, (అసలు ధర రు. 12) 2 చీరలు రు 15/- 3 చీరలు రు21/- పోస్టేజీతో సహా. 3 చీరలుకొనువారికి సిల్కు బ్లౌస్ & క్రొత్త సంవత్సర డైరీ ఉచితము.

SATISH & CO (A P. W.)
Jama Masjid, Delhi-6.

అత్యుష్ణము, ధాతునష్టము, అతిమూత్రము, నరములబలహీనత, శరీర కృశత్వము, దడ, అంగవైకల్యము, జీవశక్తి నశించుట వాటిని
వాజీప్రభ (బంగారు చేరినది)
హరించి ధాతువును గట్టిపరచును. సీసా రు 5. పోస్టుఖర్చు వేరు. కేటలాగు ఉచితం. అన్ని పెద్ద మందుల షాపులలో దొరకును.
చరకాశ్రమం ఫార్మసి (ఫోన్ 2240)
తాలూకాఫీసు ఎదుట, గాంధీ నగరం,
విజయవాడ - 3.

క్యాలెండర్లు
నాణ్యమైన ఫోటో ఆఫ్‌సెట్ క్యాలండర్లకు మమ్ము సంప్రదించండి. క్యాలండరు బొమ్మలను క్యాలెండరు మ్యానుఫ్యాక్చరర్లకు, ప్రింటర్లకు ప్రత్యేక సరలకు సప్లయి చేయుగుము.
మంచికమీషనుపెపని చేయుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను వ్రాయండి
ELITE CALENDAR Co.,
P. B. 1927, MADRAS-1

తమాషా

ఆ మెత్తని సిల్కుచీరని నిమురుతోందిగాని, రామ్మూర్తి మాటలేవీ వినిపించుకున్నట్టు లేదు.

"అమె కేది పరిపడుతుందో తెలియక ఇబ్బంది పడుతున్నా రమకుంటాను. ఎలా ఉంటారు చెప్పండి, నేను చెబుతాను."

"బాగా వచ్చన."

"వన్నమా, కొద్దిగా పుష్టిగా ఉంటారా ?"

"వన్నం."

"పొడుగా, పొట్టిగా ఉంటారా ?"

"పొడుగు."

"అయితే ఈ 'ప్లెయిన్ బ్లూ' తీసుకోండి. ఈరోజుల్లో 'క్లాస్' మనుష్యులంతా ఇవే వాడుతున్నారు. ఒకవేళ అంతగా ఆమెకి నచ్చకపోతే మళ్లీ పట్టుకొచ్చియ్యండి. దాని కేం అభ్యంతరంలేదు. నిక్షేపంలా పుచ్చుకుంటాం." రామ్మూర్తి అంతా తనే నిర్ణయించేసి అత నంగీకారం లేకుండానే పాక్ చేసి బిల్లు పట్టుకొచ్చేశాడు.

అతను రోడ్డువైపు చూస్తున్నాడు రామ్మూర్తి, మళ్లీమళ్లీ ఆ చీర నాణ్యంగురించి, అదామెకి సరిగ్గా యెలా అతికేదీ, ఒకవేళ ఆమెకి నచ్చకపోతే తిరిగి ఇవ్వచ్చుననే వివరం అన్నీ బాగా మనసులో నాటేట్టు చెబుతున్నాడు. అతనేం మాట్లాడలేదు. శిలాప్రతిమలా అతనిచ్చిన పాకెట్, బిల్లు పుచ్చుకుని మాటపాతిక రూపాయలూ చెల్లించాడు.

అతను వెళ్లబోతూంటే రామ్మూర్తి తన వ్యాపార చిట్కాల్లో అతి ముఖ్యమైనది ప్రయోగించాడు "ఈ నెల్లో వందకి మించి బిల్లుచేసినవాళ్లకి చిన్న చిన్న బహుమతుల్లాంటి విస్తున్నాం. మీ రీబిల్లు ఆమూల చూపించండి అక్కడున్నవాటిలో ఆమెకి నచ్చుతుందనుకున్నదాన్ని ఏదన్నా తీసుకోవచ్చు. పౌడర్ టిన్స్, ఫ్లవర్ వేసెస్, ఫోటో స్టాండ్స్, సెంట్ బాటిల్స్, హెయిర్ నెట్స్ చాలా ఉన్నాయి."

అతను బిల్లు, పాకెట్ పుచ్చుకుని క్రిందికి వెళ్లిపోతున్నాడు. ఒకవేళ వినబడలేదేమో మళ్లీ చెబ్దామనుకున్నాడు రామ్మూర్తి. మళ్లీ పోనీ యని పించి ఊరుకున్నాడు.

రామ్మూర్తి జీవితంలో ఆరోజు కో ప్రత్యేకత ఏర్పడింది. అలాంటి మనుష్య లంతకుముం దతనికి తారసిల్లలేదు. ఆ అనుభవ మొక వింత. అయినా సరే, ఇలాంటి ఎంతమనిషిచేతకూడా తన కిష్టం వచ్చిన మాదిరి ఖరీదుచేయించగలిగిన తన వైపు ద్యానికి అభినందించుకున్నాడు. రామ్మూర్తి డైరీలో తారీఖు చుట్టూ ఎర్ర పెన్సిల్తో సున్న చుట్టుకొని ఈ విషయం రాసుకుంటుంటే తటాలున గుర్తుకొచ్చింది.

వెంటనే, కొట్టు వదిలి వదడుగులు ముందుకు వేసి అతన్నాపి అడిగాడు : "క్షమించాలి, మా కస్టమర్స్‌లో కొంతమంది పెద్దతరహా మనుష్యులవి ఎడ్రసులు నోట్ చేసుకోడం మా కలవాటు. మీ కభ్యంతరం లేకపోతే చెప్పండి."

"శివరావ్. రిపోజ్" ఏ వీధిలో ఉన్నదీ చెప్పి వెళ్లిపోయాడు.

'రిపోజ్!' ఎంత బాగుంది పేరు. ఎంత శాంతి! ఏదో అంతులేని ఆనందంలాంటి విషాదం! లేక విషాదంలాంటి ఆనందం! త వెప్పటికైనా ఇల్లు కట్టి ఆ పేరే పెట్టాలనుకున్నాడు రామ్మూర్తి. రామ్మూర్తి మనసులో అతనిముద్ర ఎప్పటికీ చెరిగిపోకుండా నిల్చిపోయింది.

* * *

ఆ సాయంకాలం కొట్టు మూసేశాక, ఇంటికెళ్లి స్నానం వగైరా కానిచ్చి వరండాలో ఈజీ ఛైర్లో కూలబడి పేపరు తిరగేస్తున్నాడు. అమ్మాయి రేడియోదగ్గిర కూర్చొని అటూ ఇటూ స్టేషన్లు వరసగా తిప్పుతోంది. భార్య లోపలెక్కడో ఉంది.

బర్‌బర్‌మని అదిరిపోయేలా అంత పిచ్‌లోనూ అటూ ఇటూ విసుగ్గా తిప్పేసి కూతురు వగం స్వగతంలో అనుకొంది: "ఇదేమి రేడియోనో!! కావల్సినప్పుడు కావలింది రాదు. సాయంకాలం రికార్డులు వింద్దామనుకునేప్పుడు నీతిపాఠాలు' రాత్రి పడుకోబోయేప్పుడు, పడుకున్నాక రికార్డులు!"

తండ్రివంక చూసింది రమ, రోజూలాగ తనతో మాటలు కలుపుతాడేమోనని కలపకపోవడం చూసి, "తమాషాచూడు నాన్నా! ఈ ప్రపంచంలో మన క్కావల్సింది తప్పించి అన్నీ సమృద్ధిగా దొరుకుతాయి." అంది కొత్తగా కాలేజీలో జేరి సంపాదించిన పెద్దరికాన్ని ప్రదర్శిస్తూ.

రామ్మూర్తి మాట్లాడలేదు.

"దానికి రికార్డులు కావాల్ట. మీరు కాస్త చూసి పెట్టకూడదూ! ఏమిటా పరధ్యానం ?" అంటూ వెనక్కి వచ్చి నిలబడింది అప్పుడే అక్కడికొచ్చిన పెళ్లాం.

రామ్మూర్తి పేపరు పడేసి రేడియోదగ్గిర జేరి కాస్సేపు అటూ ఇటూ తిప్పాడు.

"నీ కసలు చాతగావడంలేదు, ఉండు" అని తప్పించింది కూతురు.

రామ్మూర్తి నుదుటిమీద వేళ్లు బాధగా మత్తుగా రాసుకున్నాయి. మళ్లీమళ్లీ ఆ వార్తవంకే చూడసాగాడు.

"చావుకబుర్లుకూడా అంత దీక్షగా చూడాలేమిటి ?" సాగదీసింది పెళ్లాం.

రామ్మూర్తి కేం చెప్పాలో, ఎలా చెప్పాలో అర్థం కాలేదు. కొన్ని విషయాలు పైకి చెప్పడం సంభవం కాదు, ఎంత దగ్గిరవాళ్లకైనా సరే. పేపరు కింద పడేసి "తమాషా" అని మాత్రం అనుకోగలిగాడు వగం పైకి.

ఆనాటి పేపరు "పర్సనల్" కాలములో మూడు లైన్లు :

"డియర్ లీలా,

నీ అందం ఈ లోకాన్ని కాలితో నింపడం మానేశాక అప్పుడే ఏడాది వెళ్లిపోయింది; కాని నీగురించిన జ్ఞాపకాలు నాలో రంపపుకోత పెట్టకుండా ఒక్క క్షణం— కదలదు!

నీ స్మృతులే ఆధారంగా ఈ చీకట్లో మిగిలిన,

శివరావ్,
'రిపోజ్'